# $Bhimalapuram.co.in$

# లైనక్స్ డిస్ట్రోస్

Contents


1 ఇతర రూపములు 1

2 కృతజ్ఞతలు 1

3 డిస్ట్రోలు $List of Linux Distros$ 1

4 వెనక్కి 2


## 1 ఇతర రూపములు

ఆంగ్లము తెలుగు

## 2 కృతజ్ఞతలు

గమనిక : ఈ వ్యాసమునకు స్ఫూర్తి : వికిపీడీ లోని వ్యాసము. వికిపీడీ వారికి మా కృతజ్ఞతలు తెలుపుచున్నాము..

## 3 డిస్ట్రోలు $List of Linux Distros$

లైనక్స్‌లో చాల రకములు గలవు. ఒకొక రకము "డిస్ట్రో" అనబడును. మనుష్యులకు మెదడున్నట్టు లైనక్స్ వ్యవస్థకు ప్రాణము పోయు భాగమె " కెర్నెల్". వ్యవస్థలోని వివిధ భగములను, సంబంధిన సామగ్రి "హార్డ్‌వేర్"లను, ఇవ్వబడు పనులను సరైన పద్ధతిలో చేయుటకు కావసిన సూత్రములే "కెర్నెల్". ఇతర అవయవములు: 1. $GNU, KDE$ పద్ధతులకు సంబంధించిన $package$లు. 2. వివిధ ఆదేశముల గురించి, ఇతర సంబంధిత విషయముల గురించి తయారైన టిప్పణులు "డాకుమెణ్టేషన్". 3. అన్ని యంత్రములను సరైన మార్గములో నడుపుటకు కావలసిన సూత్రములు - "డ్రైవెర్స్", అదనముగ అమర్చబడిన వసతులు - "అప్ళికేషన్స్". వాణిజ్య రంగమున గిద్దంగుల వలె - $packages$లు అంతర్జాలమున వుంచబడు - స్థావరములు - "రిపోసిటరీస్/మిర్రర్స్" గలవు. అక్కడనుండి కావసిన $packages$లను దిగుమతి చేసుకొన గలము.

ఎక్కువ వాడకములో వున్న రకములు - "డిస్ట్రోస్": వందలాది రకములైన లైనక్స్ "డిస్ట్రోస్" వ్యవహారమున గలవు. ఇవన్ని కొన్ని ప్రధాన రకములనుండి చీలిపొయినవి. ప్రత్యేక అవసములకై , భిన్నాభిప్రాయములచే, వ్యక్తికత అవసము "డెస్క్టాప్"లకై , బృందములు $[Master machines - "servers"]$లకై , విజ్ఞా రంగమునకై , వ్యాపార సంస్థలకై - శాఖోప శాఖలుగ చీలి పోయినవి. సంపూర్ణ సేవా భావము గల వర్గములచే నడుచు రకములు $["maintained by group of volunteers"]$ - ఫెడోరా, స్లాక్‌వేర్, ఆర్చ్ లైనుక్స్. రెడ్ హాట్, సూసే, ఉబుంటు వంటివి వాణిజ్యపరము$[commercial/support-by-payment-basis]$గ చెలావణీ అగుచిన్నవి. వాణిజ్య పరమైనను - సెవా బృందముల చే నడుపబడు రకములైనను - ఇవన్ని ఒకే ఆదర్శముపై ఆదారపడినవి. దిగుమతి, అమర్చుకొనుట - వంటి విషయములలో కొద్ది తేడాలు కనిపించిన అన్ని లైనక్స్ రకములలోని పద్ధతులు, ఆదేశములు, పని తీరు ఇంచుమించు ఒకటే.

* రెడ్ హాట్/ఫెడోరా: ఉన్నతమైన రకములు. క్రొత్తగ నేర్చుకొనువారికి సులువైనవి. రెడ్ హాట్: వాణిజ్యపరమైన రకము. ధన వ్యయముతో సంపూర్ణ మద్దతు లభించును. రెడ్ హాట్, $Oracle$ సంస్థ(1!)ల నుండి ఖర్చుతో కూడిన మద్దతు లభించును. సంవత్సరములోగనే క్రొత్త రూపములు $[newer versions]$అత్యాధునిక పరికరములతో వెలువడును. ఫెడొరా సేవా భావము గల బృందములతో నడుపబడుచున్నది.

* సెంటోస్: ఇది ఫెడోరా/రెడ్ హాట్ ల మరొక రూపము. ప్రధాన విత్యాసము: రెడ్ హాట్/ఫెడోరాలకు భిన్నముగ - "దీర్ఘాయుస్సు" $[longer shelf-life]$ గలది. ఎక్కువ కాలము వరకు బృందముల మద్దతు దొరకును .

* ఉబుంటు: ఇది కొన్ని ప్రధాన లైనక్స్ డిస్ట్రోస్లకు ఆదర్శమైనది.

* $Knoppix$: ఇది ఆకస్మిక రూపము గలది. " లైవ్‌సీడి".

* ఉబుంటు: వ్యక్తిగత "డెస్క్టాప్" రూపము, సాంఘీక అవసరములకు తగిన రూపము$[server versions]$లు గలది. క్రొత్త రూపము$[versions]$లలో ఆకస్మిక రూపము [ లైవ్‌సీడి - $as guest user$] కూడ గలదు.

* కుబుంటు: $KDE$ పరికరములు మాత్రమే - $GNU$ పరికరములు లేని ఉబుంటు .

* లైనక్స్ మింట్: ఉబుంటు పై ఆధారపడినది.

* ట్రిస్క్వెల్: ఉబుంటు పై ఆధారపడిన - విజ్ఞాన రంగములకు అవసరమైన ఉచిత పరికరములో నిండినది.

* ఆర్చ్ లైనక్స్: ఇది ఈ రంగమున ఎక్కువ అనుభవము గలవరికైనది.

* జెన్టూ: ఈ రంగమున ఎక్కువ అనుభవము గలవారికి మాత్రమే. ఫ్రీబీస్డి లోని *ports* వంటి పద్ధతులు - స్వయంచాలకముగ - తనకు తానే వ్యవహరించు విధానములు అమర్చబడినది.

* ఆండ్రాయిడ్: గూగ్ల్ వారు నిర్మించిన ఒక గొప్ప డిస్ట్రో. ప్రధానముగ చరవాణి[*mobiles*]కై తయారింపబడినది - కాని ఇత్రవ డిస్ట్రోస్లకు ఎక్కడ తీసిపోని గొప్ప పని తీరు గలది.

* స్లాక్వేర్: అన్ని డిస్ట్రోలకు ముందు వచ్చినది. ఇంకను సేప బృందముచే నిర్వహింబడు ఒక గొప్ప డిస్ట్రో. యునిక్స్‌ను పోలినది. అనుభవజ్ఞులకు మాత్రమే సరైనది!.........

* డైనబోలిక్: దొరకు స్థావరము [*dyneDOTorg*].*multimedia*- చిత్ర, చలన చిత్ర, గాత్ర /శ్రవణ ములకు సంబందించిన పనుల కొఅకు ప్రత్యేకముగ తయారింపబడిన డిస్ట్రో.

* మ్యూసిక్స్: దొరకు స్థావరము: *musicx DOTcom*- ఇది *multimedia*- చిత్ర, చలనచిత్ర, శ్రవణ క్రియలకు అవసములకైన ప్రత్యేక డిస్ట్రో.

* ప్రోటి యన్ ఆపరేటింగ్ సిస్టం: యంత్రములలోపల వుంచబడ్డ భాగములు నడుపుటకు లేక యంత్రములోనే పనిచ్చేయుటకైన ప్రత్యేక రూపము.

* ప్రోటి యన్ ఆపరేటింగ్ సిస్టం: యంత్రములలోపల వుంచబడ్డ భాగములు నడుపుటకు లేక యంత్రములోనే పనిచ్చేయుటకైన ప్రత్యేక రూపము.

* ఆకస్మిక రూపములు [లైవ్‌సీడి/డీవీడి]: ఇవి ramలోనే పని చేయును. ఈ వర్గములో విశిష్టమైనవి: - పప్పి లైనక్స్ [ వేగవంతమైనది, సాదారణముగ ఉపయోగింపబడు యంత్రములను గుర్తించి - వాటితో పని చేయ గలదు], స్లాక్స్[ విడి విడి భాగములు గలది, అవసరమునకు తగినట్టు విస్తరించుటకు వీలది , వేగవంతమైనది], లింప్ [ చిత్ర, చలనచిత్ర, శ్రవణ క్రియల కొఅకు ప్రత్యేకముగ రూపొందింప బడినది]. ఇవన్ని లైనక్స్ డిస్ట్రోస్ల సూక్ష రూపములు. ఇట్లు సూక్షమ రూపములు వాడుట వలన కలుగు లాభములు: 1. అతి వెగమైనవి -[ కారణము- చిన్న రూపము - ఇవి జీబిలలో కాక ఎంబీలలో ఉండును]. 2. ఉన్న వ్యవస్థ తో ఎటువంటి సంబంధము ఉండదు. 3. సంపూర్ణ భద్రత- బయటనుండి అంతరాయములు, ఆక్రమణలు, వైరస్ మాల్వేర్ వంటి ఉపద్రవములు లేవు. కనుక డిస్ట్రోస్ల క్రొత్త రూపము[*versions*]లలో అదనముగ ఈ వసతి కల్పింబడుచున్నది - ఒక "అతిథి[*guestuser*]" గ - అంటే దిస్రొ/హర్డ్ దిస్క్ వాడకుండ కావలసిన పనులు పూర్తి చేసుకొన వచ్చును.

* అనానిమిటి:: భద్రత : ఎక్కువగ వాడబడు నవి 1. టైల్స్ స్థావరము *tailsDOTboumDOTorg*. 2. *TOR* స్థావరము *torprojectsDOTorg*. 3. *ipredia* స్థావరము *iprediaDOTorg*. 4. వోనిక్స్: స్థావరము*whonixDOTorg*. ఇవి అంతర్జాలము నుండి వచ్చు దండయాత్రలు, అంతరాయములనుండి రక్షణ కలిగించును.

* పెలికన్ హెచ్‌పీసి. ఇది *computer*ల కూటమి[*cluster*]సృష్టించును. అతివేగమైన/సమాంతర [*parallel*]*systems* తయారు చేయ గలదు...*Highspeedcomputingandparallelcomputing*లకు వీలైనది.

* ఆన్ని డిస్ట్రోస్ల వెనక వున్న పద్ధతులు, అదేశములు, వ్యవహార శైలి ఇంచుమించు - (కొన్ని చిన్న చిన్న మార్పులు తప్ప) ఒకటే.

## 4 వెనక్కి

విభాగము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు